


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
శుక్రవారం 29 ఆగష్టు 2025

## ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా
# వెంటనే స్పందించాలి

రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి
జిల్లాలో భారీ వర్షాలు వరదల సహాయక చర్యల్లో పాలన యంత్రాంగం తీరు అభినందనీయం
యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారానికి
ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును చరవాణి ద్వారా ఆదేశాలు
భారీ వర్షాలు వరదలపై జిల్లా యంత్రాంగం తరపున చేపట్టిన సహాయక చర్యలను వివరించిన జిల్లా కలెక్టర్ రాహుల్
పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో గౌరవ వందన స్వీకరించిన ముఖ్యమంత్రి
స్వాగతం తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు.
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

భారీ వర్షాలు వరదల కారణంగా ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించాలని సహాయక చర్యలు ముమ్మరం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకుని అధికారులతో జిల్లాలో భారీ వర్షాలు వరదలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకస్మికంగా సంభవించేవే ప్రకృతి విపత్తులు అని అటువంటి విపత్తుల సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ఆస్తి నష్టం పంట నష్టం ప్రాణ నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. యుద్ధ

మిగతా 2 లో..

## నందిగామ బ్రిడ్జి నిర్మాణ పనులకు కృషి చేస్తాం..
### మెదక్ ఎంపీ మాధవినేని రఘునందన్ రావు

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామ శివారులో భారీ వర్షాలకు ధ్వంసమైన బ్రిడ్జిని గురువారం మెదక్ ఎంపీ

మిగతా 2 లో..

## రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం
### మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు



2 లో..

## నందిగామ బ్రిడ్జిని సందర్శించిన
# మంత్రి దామోదర్ రాజనర్సింహ

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో గత రెండు రోజుల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గ్రామ శివారులో గల బ్రిడ్జి ధ్వంసం కావడంతో గురువారం ఆరోగ్య వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ బ్రిడ్జిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురవడం ఇదే మొదటిసారి.ఈ వర్షాలకు ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నందిగామలో వరద తాకిడికి బ్రిడ్జి పూర్తిగా దెబ్బ తినడం జరిగిందనిబ్రిడ్జి పనులను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు,టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు తాజా మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి, మండల అధ్యక్షుడువెల్దుర్తి వెంకటేష్ గౌడ్,ముత్యం



మిగతా 2 లో..

## వరద బాధితులను ఆదుకుంటాం

8 లో..

# జలదిగ్బంధంలో మెదక్ జిల్లా

### ప్రజలు అధైర్య పడవద్దు పాలనయంత్రాంగం అండగా ఉంది
### రాష్ట్ర కార్మిక మైనింగ్ శాఖ మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

వరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని వరద సహాయక చర్యలపై ఇప్పటికే కోటి రూపాయలు మంజూరు చేశామని అత్యధిక నిధుల మంజూరు కి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ప్రత్యేక అధికారి డాక్టర్ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఇతర శాఖల జిల్లా అధికారులతో మెదక్ జిల్లా భారీ వర్షాలు వరదలు సహాయక చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

ఒరిస్సాలో ఏర్పడిన ఉపరితల ద్రోని వలన మెదక్ జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్నాయన్నారు 40 సంవత్సరాలలో మెదక్ జిల్లాలో

ఇంత మేరకు అత్యధిక భారీ వర్షపాతం చూడలేదన్నారు. మన

మిగతా 2 లో..

సూర్య
శుక్రవారం 29 ఆగష్టు 2025

## ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా

# వెంటనే స్పందించాలి





(మొదటి పేజీ తరువాయి..)

ప్రాతిపదికన పంట నష్టం ఆస్తి నష్టం ప్రాణనష్టాన్ని అంచనాలకు అనుగుణంగా నష్టపరిహారానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించారు.

మెదక్ జిల్లాలో భారీగా వర్షాలు వరదలు ముంచేత్తుతున్న కారణంగా వాగులు చెరువులు ఉదృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ లో భాగంగా వరద నష్టాలను అంచనాలు వేస్తూ శాశ్వత ప్రాతిపదికన హై లెవెల్ బ్రిడ్జి లు కట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసినప్పుడు ఫోటో క్యాప్చర్ వీడియో క్యాప్చర్ ద్వారా జిల్లాలో జరిగిన సమగ్ర వివరాలను భద్రపరచాలని సూచించారు వర్షపాత నమోదు వివరాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలకు పలు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.జిల్లాల యూరియా కొరత విషయంలో బఫర్ స్టాక్ డిస్పే చేస్తూ ఉన్నామని రైతులు రాబోవు పంటలకు కూడా ఇప్పటి నుండే యూరియా కొనుగోలు చేయడం వల్ల కొరత ఏర్పడుతుందని నానో యూరియా పై రైతులకు అవగాహన పెంపొందించాలన్నారు. చివరగా ఫ్లడ్ ఎఫక్టెడ్ ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులుతో పాటు పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావ్, మెదక్ ఎంపీ రఘు నందన్ రావు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, అదనపు కలెక్టర్ నగేష్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జలదిగ్బంధంలో మెదక్ జిల్లా

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వరదల వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని తక్షణ సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించినట్లు వివరించారు. పునరావాస కేంద్రాల్లో వరద బాధితులకు జిల్లా యంత్రాంగం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. వరద నీరు చేరి బిల్లింగ్ పైకి చేరుకున్న ప్రజలను హెలికాప్టర్ ద్వారా తరలించాలని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనపల్లి రోహిత్ రావు గారు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని వాతావరణ ప్రతికూల ప్రభావంతో హెలికాప్టర్ వెళ్లలేని పరిస్థితి నెలకొందని చెప్పారు. విపత్తు నిర్వహణ బృందం సహాయక చర్యలు నిమగ్నమై వారిని పునరావస్ కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు. ఏ సమయంలోనైనా మెదక్ జిల్లాకు రావడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. జిల్లా అధికారులు సమస్యనైనా తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతామని వివరించారు.

అనంతరం ఇరిగేషన్ వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల వారీగా వరద నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలోజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రకృతి విపత్కర పరిస్థితిలను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి జిల్లా పాలన యంత్రాంగం అప్రమత్తంగా ఉందన్నారు.మెదక్ జిల్లా భారీ వర్షాలు వరద ఉధృతిపై హవేలి ఘనపూర్ మండలం జలదిగ్బంధంలో చిక్కుకుందనిఅత్యధికంగా 300 మిల్లీమీటర్లు మీటర్స్ వర్షపాతం నమోదయిందని తెలిపారు.పాపన్నపేట నిజాంపేట్ శంకరంపేట్, రామాయంపేట మండలాల్లో 200 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదయింది అన్నారు. ఎస్డిఆర్ఎఫ్ (03) బృందాల సిద్ధంగా ఉన్నాయని, 40 మంది ఆర్మీ బెటాలియన్ రంగాల్లో ఉందన్నారు, రామాయంపేటలో వరద ఉధృతి వలన మిషన్ భగీరథ పైప్లైన్ డ్యామేజ్ అవ్వడం జరిగిందని వెంటనే పునరుద్ధరించడం జరిగిందన్నారు. పంచాయతీరాజ్ , రోడ్ల భవనాల శాఖ,ఇరిగేషన్ వరద నష్టాలను శాఖలు. తాత్కాలిక మరమ్మత్తులపై దృష్టి సారించారని, వరద ఉధృతి తగ్గిన వెంటనే . శాశ్వత మరమ్మత్తులపై చర్యలు చేపడతామన్నారు. ఆర్డీవోలుమండల ప్రత్యేక అధికారులు, పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలు నిమగ్నమై ఉందన్నారు అనంతరం మంత్రివర్యులు పునరావాసకేంద్రాలలో ప్రజల సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు, హెల్త్ క్యాంపును సందర్శించి ఎటువంటి అనారోగ్య పరిస్థితి తలెత్త కుండా చికిత్సలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నందిగామ బ్రిడ్జి నిర్మాణ పనులకు కృషి చేస్తాం..

(మొదటి పేజీ తరువాయి..)

రఘునందన్ రావు సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు చాలా చోట్ల రోడ్లు బ్రిడ్జిలు కూలిపోయాయని నేషనల్ హైవే రీజినల్ ఆఫీసర్ కృష్ణ కాంత్ మాట్లాడమని వారు సిబ్బందితో కలిసి ధ్వంసమైనటువంటి రోడ్లను పరిశీలిస్తున్నారన్నారు.వరద ఉధృతి తగ్గిన వెంటనే ఈ పాత బ్రిడ్జిని తొలగించి కొత్త బ్రిడ్జి నిర్మించాలని ఆదేశాలు జారీ చేశామని.ఢిల్లీకి నితిన్ గడ్కరి కార్యాలయానికి ఫ్యాక్స్ ద్వారా మెసేజ్ పంపించామన్నారు.ఈ సమయంలో గ్రామ యువకులంతా ప్రమాదంలో ఉన్న వారికి సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాజిరెడ్డి,ఆర్ ఐ లు ప్రీతి,హిమాద్, మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి,బిజెపి జిల్లా అధ్యక్షుడు మల్లేశం, మండల అధ్యక్షులు చంద్రశేఖర్,శ్రీనివాస్,నరేష్ మహంకాళి, సిద్ధరాంరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ బ్రిడ్జిని సందర్శించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

(మొదటి పేజీ తరువాయి..)

రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల బాలయ్య,బాజా రమేష్,నందిగామ గ్రామ అధ్యక్షులు అంజిరెడ్డి,కొమ్మట బాబు, శ్రీనివాస్,సుధాకర్,రిషికేష్, ఆంజనేయులు,దేమే యాదగిరి,అల్లాడి వెంకటేష్, సిద్ధ రాములు,తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

మెదక్ జిల్లాలో మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఏర్పడిన వరద ప్రభావిత ప్రాంతాలు అయిన హావేళిఘణపురం మండలంలో బూర్గుపల్లి,వాడి రాజపేట్ గ్రామాల్లో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి లు గురువారం పర్యటించారు.వరదలో ఆటోలో కొట్టుకపోయి ఇద్దరు మరణించడం బాధాకరం అని ఆయన అన్నారు. గంటల పాటు ఎదురుచూసినా సాయం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇద్దరు గల్లంతు అయి ప్రాణాలు కోల్పోయారని అన్నారు.వరదలో కొట్టుకపోయి చనిపోయిన సత్యనారాయణ మృతుదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని తెలిపి ఆర్థిక సాయం చేశారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వరద నివారణ చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫ్లమై పోయింది. వరద నివారణ చర్యలు చేపట్టాక ఇద్దరు యువకులు మరణించడం దురదృష్టకరం. రాజుపేట గ్రామానికి చెందిన సత్యనారాయణ,యాదగౌడ్ ఇద్దరి ఆటోలు మెదక్లో ఉన్న వాళ్ల పిల్లలను తీసుకురావడం తీసుకురావడానికి బయలుదేరారు. మార్గమధ్యలో వరద ఉధృతి ఎక్కువగా కావడంతో వరదలో ఆటో కొట్టుకపోయి ఒక కరెంటు స్తంభానికి ఇద్దరు పట్టుకున్నారు.ఆ కరెంట్ స్తంభం పైనే మూడు నాలుగు గంటల నుండి జిల్లా యంత్రానంగానికి సమాచారం ఇచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం. వరద ఉధృతి ఎక్కువ కావడంతో కరెంటు స్తంభం కొట్టుకపోవటంతో వీళ్ళిద్దరూ చనిపోయారు.ఇలాంటి సమయంలో హెలికాప్టర్ ద్వారా గాని ఎస్ డి ఆర్ ఫ్ బృందాల ద్వారా గాని వాళ్ళ ప్రాణాలను కాపాడే అవకాశం ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేయలేకపోవుకోవడంతో వాళ్ళు ప్రాణాలు కోల్పోయారు.నిన్న గవర్నమెంట్ చర్యలు భాగంగా హెలికాప్టర్ తెప్పిస్తే ఇద్దరి ప్రాణాలు కాపాడి అవకాశం ఉండేది. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం . ముందస్తు చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం అని అన్నారు. నిజాంసాగర్ కు వచ్చిన వరద ఉధృతిని గేట్ల ద్వారా ఎత్తి దిగువకు వదిలేస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదు. ఈ బ్యాక్ వాటర్ వలన ఈ గ్రామాలలో పంట నష్టం తీవ్రంగా జరిగింది. వాడి గ్రామం నుండి రాజపేట వరకు మార్గమధ్యలో రోడ్డు ధ్వంసం అయ్యింది,కరెంటు స్తంభాలు విరిగి రోడ్లపై పడ్డాయి. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రివ్యూ పెట్టి పరిస్థితిని కనుక్కోవాల్సింది పోయి మూసినది సుందరకరణ రివ్యూ పెట్టడం పై మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు అంటే రాష్ట్ర ప్రభుత్వానికి లెక్కలేకుండా పోయిందన్నారు. రెండు రోజులుగా హవెలి ఘనపూర్ మండలంలో ఐదు గ్రామాలకు విద్యుత్ సరఫరా, త్రాగునీటి వసతి కూడా లేదు. ఇలాంటి గ్రామాలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని ప్రజలకు తాగడానికి త్రాగునీటిని తినడానికి భోజనం వసతులు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇలాంటి పరిస్థితులలో ఒక హెలికాప్టర్ ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర మంత్రులకు ముఖ్యమంత్రులకు బీహార్ ఇతర రాష్ట్రాలు తిరగడానికి హెలికాప్టర్ వస్తుంది కానీ ప్రజల ప్రాణాలు కాపాడడానికి హెలికాప్టర్ రాకపోవడం దురదృష్టకరమన్నారు.ఈ వరదల్లో నష్టం జరిగిన ప్రతి రైతుకు ఎకరాకు 25000 ఆర్థిక సాయం అందించాలని, వరదలో ఇద్దరు చనిపోయిన సత్యనారాయణ, యాదవ్ గౌడ్ కుటుంబానికి చెరో 25 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా దూప్సి సింగ్ తండా ప్రజలు రెండు రోజుల్లో వాటర్ లోనే ఉన్నారని త్రాగడానికి త్రాగు నీటిని తినడానికి భోజన సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం ద్వారా దొరకని యాదవ్ గౌడ్ శవాన్ని వెతికి వాళ్ళ కుటుంబ సభ్యులకు అప్పగించాలని కోరారు.వీరితోపాటు మాజీ సర్పంచ్ చెన్నా గౌడ్,యామి రెడ్డి ,సాయ గౌడ్ , నాయకులు బిక్షపతి రెడ్డి ,హన్మంత్ రెడ్డి ,సిద్దిరాంరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి , సాప.సాయిలు , శ్రీనివాస్ ,మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగ . నరేందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అమ్మక్క చెఱువు అలుగు పారడంతో ప్రత్యేక పూజలు

**కొడిపల్లి మేజర్ న్యూస్ :**



కొడిపల్లి మండలం వెల్మకన్న గ్రామంలో గల అమ్మక్క చెఱువు అలుగు పారడంతో గ్రామ మాజీ సర్పంచ్ రాజేందర్ మరియు రైతుల ఆధ్వర్యంలో అలుగు వద్ద బుధవారం ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయ కొట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ అమ్మక్క చెరువు అలుగు పారడంతో రైతులకు ఊరట కలగడమే గాక ఖరీఫ్, రబ్బి పంటలకు గాను గ్రౌండ్ వాటర్ పెరిగి బోరు బావులు సమృద్ధిగా వాటర్ తో ఉంటాయని అందుకే గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించినట్లు రాజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ వైస్ ఎంపిపి నవీన్ గుప్త, వనమాల రాములు, కగ్రోల విఠల్, కగ్రోల నర్సింలు, బాల్ లింగం, రవి సాగర్, సత్యనారాయణ, సతీశ్ యాదవ్ , పూలియా, సాయి గౌడ్, శ్రీనివాస్, సిద్ధిరాములు, అనిల్, ముత్యాలు, ముకేష్, మనోహర్, జహంగీర్, వెంకట్, శ్రీధర్, మల్లేశం, ఏగొండ, యాదగిరి, మహేష్, సామెల్, సందీప్, సురేష్, మరియు రైతులు పాల్గొన్నారు.

# నీట మునిగిన రైలు పట్టాలు

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్......**



రాత్రికి కురిసిన భారీ వర్షానికి కుకునూరుపల్లి మండల కేంద్రంలో రెడ్డి చెరువు కళకళమ్మ చెరువు లక్ష్మీ చెరువల్లో భారీగా నీరు చేరుకోవడంతో పోటెత్తినా మత్తడ్లు, కలకలమ్మ చెరువు మత్తడి కాలువ మూసుకుపోవడంతో పంట పొలాల మీదిగా పోటెత్తిన వరద నీరు, రైతులు 20 రోజుల క్రితం వరి నాట్లు వెయ్యడంతో భారీ నీటి ప్రభావానికి వరి నాట్లు కొట్టుకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆందోళన చెందుతున్నారు.లక్ష్మి చెరువు భారీగా మత్తడిపోవడంతో రైల్వే ట్రాక్ ఇరువైపులా భారీగా వరద నీరు చేరుకొని రైల్వే బ్రిడ్జి వద్ద రైలు పట్టాలు నీట మునిగాయి. రామచంద్రాపూర్ చెరువుకు భారీగా నీరు చేరడంతో ప్రమాదకరంగా మారిన చెరువు కట్ట గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. బొబ్బాయిపల్లి ధర్మ రెడ్డి చెరువు మత్తడి శిలావస్థకు చేరుకున్నాయి.కుకునూరుపల్లి మండలంలో ఇరిగేషన్ అధికారి ఉన్నాడా లేడా అని గ్రామస్తులు అనుకుంటున్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట అమరులకు ఘన నివాళి....

**మద్దూర్/మేజర్ న్యూస్.....**

మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో నాడు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన అమరవీరులకు బిఆర్ఎస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు బర్మ రాజ మల్లయ్య మాట్లాడుతూ నాడు తెలంగాణ సాయుధ పోరాటంలో దొరలను జాగిర్దారులను దేశ్ ముక్ లను ఎదురొడ్డు ఒకేరోజు బైరాన్ పల్లి లో 118 మంది అమరులయ్యారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలకే పరిమితమయ్యాయని అన్నారు. ప్రభుత్వాలు స్పందించి బైరాన్ పల్లి ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అన్నారు. బైరాన్ పల్లి పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లోకి చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల ఉపాధ్యక్షులు ఇమ్మడి సంజీవరెడ్డి, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ మైపాల్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, రామస్వామి, రాజలింగం, రాములు, చారి, గట్టు మల్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి

## మెదక్ జిల్లాలో ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మాజీ మంత్రి



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

వరద నివారణ చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని సీఎం రేవంత్ రెడ్డి పనితీరు ను సిద్దిపేట. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఒకవైపు ప్రజల ప్రాణాలు పోతుంటే రేవంత్రెడ్డి మూసీ సుందరీకరణ, ఒలింపిక్స్ ఆటల పోటీల మీద రివ్యూలు చేస్తున్నాడని మండిపడ్డారు. నిన్న ఒక మంత్రి హెలికాప్టర్ను అత్యవసర పరిస్థి తుల్లోనే వాడాలని అంటున్నాడు.. వాళ్లేమో పెళ్ళికి, బీహార్ లో రాజకీయాలకు వాడుతారని దుయ్య బట్టారు. మెదక్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో హరీష్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం గురువారం పర్యటించింది, రాజీపేట గ్రామంలో వరదలో చిక్కుకొని చనిపోయిన సత్యం కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మెదక్ జిల్లా రాజీపేట వరదల్లో చిక్కుకొని ఇద్దరు కరెంటు పోల్ ఎక్కి నాలుగైదు గంటలపాటు సహాయం కోసం ఎదురు చూశారు. జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగానికి సమాచారమిచ్చినా వారు పట్టిం చుకోలేదు.. మధ్యాహ్నం కరెంట్ పోల్ కూడా కొట్టు కుపోవడంతో వారు చనిపోయారు. హెలికాప్టర్ పంపించి ఉంటే వాళ్ల ప్రాణాలతో దక్కేవారు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమే అని దుయ్యబట్టారు. చనిపోయిన రెండు కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన పంట పొలాలకు ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. మెదక్ ముంపు ప్రాంతాలకు ప్రజలు సహాయక చర్యల కోసం ఎదురుచూస్తున్నారని, తాగునీరు లేకపో వడంతో వర్షం నీరు తాగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధూప్సింగ్ తండావాసులు సహాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టి చ్చినట్టు కనిపిస్తుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఆయన వెంట మెదక్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి , దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, నాయకులు ఉన్నారు.

# విద్యుత్ పోరాట అమరవీరులకు జోహార్లు




**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక మండలకేంద్రంలో దుబ్బాక పట్టణ కమిటీ సి పి ఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ ఆధ్వర్యంలో పోరాట అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళుకర్పించారు.అనంతరం సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ ప్రజలకు, వ్యవసాయంలాంటి కీలక రంగాలకు,సేవా రంగాలకు,ప్రైవేటు పరిశ్రమలకు కూడా సరఫరా చేస్తున్న సమయంలో ప్రపంచబ్యాంకు సంస్కరణలలో భాగంగా విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయడానికి విద్యుత్ ఛార్జీల పెంపు 2000 సంవత్సరంలో జరిగిందనీ వీటికి వ్యతిరేకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తొమ్మిది వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటం ప్రారంభమైందనీ దీనికి వ్యతిరేకంగా 2000 ఆగస్టు 28న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని మరో జలియన్వాలాబాగ్ చేయాలని అప్పటి ప్రభుత్వం బషీర్ బాగ్ వద్ద ప్రదర్శనను అడ్డుకుని బుల్లెట్ల వర్షం కురిపించి పదుల సంఖ్యలో కాల్పులు జరపడంతో వందల సంఖ్యలో తీవ్రంగా గాయాల పాలయ్యారనీ,రామకృష్ణ, విష్ణువర్ధన్,బాలస్వామి అమరులయ్యారనీ ఆవేదన వ్యక్తం చేశారు.వారి ప్రాణ త్యాగం విద్యుత్తు ప్రైవేటీకరణ ఆగిపోయి నేటికీ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందుతున్న దంటే అది ఆ ఉద్యమ ఫలితమే అన్నారు. విద్యుత్ కీలకమైన రంగాన్ని ఆదానీ,అంబానీలకు అప్పగించ దానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం . విద్యుత్ సవరణ చట్టం ముందుకు తెచ్చిందని విమర్శించారు.ఆనాటి విద్యుత్తు ఉద్యమం దేశానికే ఆదర్శంగా నిలిచిందనీ,కానీ నరేంద్రమోడీ బీజేపీ ప్రభుత్వం విద్యుత్తును కేంద్ర జాబితాలోకి తీసుకుంటూ చట్టాలు చేస్తుందని మండిపడ్డారు. వ్యవసాయరంగంలో విద్యుత్ వినియోగానికి, మోటర్లకు మీటర్లు బిగించాలని రాష్ట్రాలపై వత్తిడి చేయడం దుర్మార్గం అన్నారు.విద్యుత్ రంగాన్ని సంపూర్ణంగా ప్రైవేటీకరించడానికి 2020 విద్యుత్ సవరణ చట్టం ప్రకారం విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు అన్నీ ప్రైవేటువారికి కారుచౌకగా అప్పగించడానికి, ప్రైవేట్ విద్యుత్ ఉత్పత్తిదారులైన రిలయన్స్ అదానీ వంటి కంపెనీలకు లాభాలు వచ్చేవిధంగా విద్యుత్ ఛార్జీలను నిర్ణయించేలా విధానం రూపొందించిందనీ విమర్శించారు.అత్యంత కీలకమైన విద్యుత్ రంగం దేశమంతటా ప్రైవేటు వ్యక్తుల స్వంత ఆస్తిగా మారిపోతే మొత్తం దేశ ప్రజల భవిష్యత్తే అంధకారంగా మారిపోతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు.దేశ ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు.వారికి మతం, కులం, భాష, ప్రాంతం భావోద్వేగాలు ఎక్కించి వారిని మత్తులో ఉంచి విద్యుత్ సంస్కరణలు అమలు చేయించుకునే కుట్రలు బీజేపీ చేస్తుందని విమర్శించారు. ఆనాడు కమ్యూనిస్టుల నాయకత్వంలో పెద్ద ఉద్యమాలు చేయడం వలన ఆస్తులు కాపాడబడ్డాయనీ,ధరలు పెరగకుండా ప్రైవేటుకు సంస్థలను అమ్మకుండా ఆపగలిగామనీ,అందుకే ఆనాటి విద్యుత్ పోరాట స్ఫూర్తితో కేంద్ర బీజేపీ ప్రభుత్వ విద్యుత్ రంగం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తిరిగి ఉద్యమాలు చేయాల్సిన అవసరం నేడు ఉన్నదనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి సి ఎం దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్. నాయకులు బత్తుల రాజు మల్లేశం మల్లికార్జున్ నాగరాజు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగ సంబరాలు

**చేర్యాల మేజర్ న్యూస్**

చేర్యాల మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపల్ జి.సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం వినాయకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వినాయకుని ప్రత్యేకత గురించి మాట్లాడడం జరిగింది. ఈ వేడుకలో శ్రీ చైతన్య యాజమాన్యం పాల్గొనడం జరిగింది.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



## జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల జిల్లా కేంద్రంలో నీట మునిగిన పలు కాలనీలను గురువారం రోజున జిల్లా కలెక్టర్ హైమావతి పోలీస్ కమీషనర్ అనురాధ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ నుండి మోడ్రన్ బస్టాండ్ మధ్యలో రోడ్ వెంబడి బ్రిడ్జి పైన నీరు చేరిన ప్రాంతాలను పరిశీలించి నీటి ఉధృతి తగ్గేవరకు రాకపోకలు నిలిపివేయాలని పోలీస్ అధికారులు బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు.శ్రీనగర్ కాలనీలో వరద నీటిలోనే నడుస్తూ నీటమునిగిన కాలని వాసులను సురక్షిత ప్రాంతాలను తరలించడం కోసం ఎన్డిఆర్ఎఫ్ బృందాలను రప్పించి పునరావాస కేంద్రాల లోకి మళ్లించాలని రెవెన్యూ అధికారులకు తెలిపారు కోమటిచెరువు మత్తడి నుండి నీరు ఉధృతంగా వెళ్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎన్సాన్పల్లి నుండి కోమటి చెరువు నీరు వచ్చే బ్రిడ్జి గుండా కాలువనిండ నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. శ్రీచైతన్య స్కూల్ ముందు భాగం లో ఉన్న కల్వర్టు గుండా నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించి రోడ్ డ్యామేజ్ అయిన ప్రాంతంలో కోతకు గురికాకుండా ఇసుక బస్తాలు వెయ్యాలని అధికారులకు సూచించారు.శ్రీనివాస్ నగర్ కాలనీలో నీట మునిగిన ప్రాంతాన్ని,లోహిత్ సాయి ఆసుపత్రి పైనుండి నర్సాపూర్ చెరువు నీట మునిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తూ కింద ఉన్న నర్సాపూర్ చెరువు మత్తడి ప్రాంతాన్ని పరిశీలించి నీరు వేగంగా వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. తొగుట వీరు వెంట ఏసిపి రవీందర్, తహసీల్దార్ కిరణ్, పోలీస్ ఇతర శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేపడతామని, రాష్ట్రంలో ఉచిత విద్యుత్ విద్యుత్ పోరాట అమరవీరుల ఫలితమే అని %జూవీ% సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈరోజు సదాశివపేట సిపిఎం ఆఫీసులో అమరవీరుల 25వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యుత్ పోరాట మృతవీరులు విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ ల చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలోతెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ విద్యుత్ రంగాన్ని ప్రపంచ బ్యాంకు షరతుల్లో భాగంగా విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తూ రైతాంగం పై, ప్రజలపై మోపుతున్న విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఉతృతమైన ఉద్యమాలు జరిగాయన్నారు. ప్రైవేటీకరణ ఆపివేయాలని, ప్రజలపై విద్యుత్ బారాలు వద్దే వద్దు అంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాల్లో ప్రజాగ్రహాన్ని చవిచూసిన ఉద్యమం విద్యుత్ పోరాటం అన్నారు. దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 100 రోజులపాటు ఈ విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమం 9 వామపక్ష,కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో జరిగిందని అన్నారు. ప్రతి గడపకు ఈ ఉద్యమం వెళ్లిందని విద్యుత్ ప్రైవేటీకరణ జరిగితే పేదలకు, రైతాంగానికి తీవ్రమైన నష్టమని గ్రహించిన ప్రజలందరూ పల్లె పల్లె నుండి ఈ ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యారని ఈ సందర్భంగా నిర్వహించిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో వేలాదిమంది ప్రజలు పాల్గొన్నారని అన్నారు. పాలక ప్రభుత్వం పోలీసులను ఉసిగొల్పి ఆగస్టు 28 న బషీర్బాగ్ వద్ద ముగ్గురు అమరులను కాల్చి చంపిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున బంద్ కు పిలిపిస్తే ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని బంద్ ను జయప్రదం చేయడం జరిగిందన్నారు. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఆ ప్రభుత్వాన్ని నామరూపాలు లేకుండా ఓడించారన్నారు. ముగ్గురు అమరవీరుల బలిదానంతో నేటికీ పాలక ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంచకుండా ప్రజలందరికీ ఉచిత విద్యుత్తు అందిస్తున్నారని దీనికి కారణం విద్యుత్ పోరాట అమరుల ప్రాణ త్యాగ ఫలితమేనని అన్నారు. సమస్యలతో సతమవుతున్న ప్రజలు కదిలితే ఉద్యమం ఎలా ఉవ్వెత్తున ఎగిసిపడుతుందో చరిత్రలో నిలిచిన ఉద్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం మతోన్మాద, కార్పోరేట్ విధానాలను కొనసాగిస్తుందని, రాబోయే కాలంలో సరళీకరణ,ఆర్థిక, మతోన్మాద,కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ పెద్ద ఎత్తున ఉద్యమాలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అన్నారు. గ్రామాలలో అనేక రకాల సమస్యలు పేరుకుపోయాయని స్థానిక సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా బలమైన ఉద్యమాలు నిర్మిస్తున్నామని అన్నారు.ప్రజలందరూ ప్రజా ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నర్సింలు మల్లేష్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు ఎండి నజీర్ మునీర్ భాయ్ మై బలి తదితరులు పాల్గొన్నారు



# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు......



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....**

జిల్లా కేంద్రంలోని లోతట్టు ప్రాంతాలను గురువారం రోజున స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా సిద్దిపేటలో 10 సెంటీమీటర్ల వర్షం పడిందన్నారు.తొగుట మండలంలో 20 సెంటీమీటర్ల వర్ష%శీ% కురియడం వల్ల బారీగా వరద నీరు కోమటి చెరువులోకి చేరడంతోనే కోమటి చెరువులో నీటి స్థాయి ఒకేసారి పెరిగి కోమటి చెరువు మత్తడి ద్వారా బారీగా నీరు రావడం జరిగిందన్నారు. గత 20 సంవత్సరాలలో సిద్దిపేటలో ఇలాంటి వర్షం ఎప్పుడు పడలేదన్నారు. భారీ వర్షం వల్ల సిద్దిపేటలో పలు కాలనీలు జలమయమయ్యాయనీ అన్నారు. సిద్దిపేటలో వచ్చిన వరదను తగ్గించడానికి నర్సాపూర్ చెరువుకు ఒక మీటర్ తొలిగించామన్నారు. నర్సాపూర్ చెరువు నీటిని శనిగరం వాగు,మందపల్లి వాగు వైపు నీళ్లు మళ్లించామని తెలిపారు. భవిష్యత్తులో వరద వచ్చినపుడు ఎలా చర్యలు చేపట్టాలో ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికలు చేయాలని సూచించడం జరిగింది.ప్రజలు కూడా సహకరించాలన్నారు. నాలాలు కబ్జాలు చేసి సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు కట్టడం వల్ల ఇలాంటి ఇబ్బందులు వస్తాయని సూచించారు.నాలాలు కబ్జాలు చేసి ఇల్లు నిర్మించుకున్నాక వరదలు వస్తే బాధపడితే ఎలా అని చెప్పారు.లోతట్టు ప్రాంతాలలో తక్కువ ధరకు వస్తున్నాయని ఇల్లు నిర్మాణం విషయంలో ప్రజలు ఆలోచించుకోవాలని సూచించారు.రానున్న రోజుల్లో ప్రజలు సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు నిర్మించుకోకూడదన్నారు.మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పరవేక్షణ చేయాలనీ అన్నారు.ప్రజలు ఆందోళన చెందరాదని అన్నారు.

# సిద్ధంగా ఉన్న ఎస్డిఆర్ఎఫ్ బృందం......

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

గత రెండు రోజులు గా కురుస్తున్న భారీ వర్షాలకు కోమటి చెరువు ఉధృతంగా ప్రవహిస్తున్న కారణంగా వరదలతో ఇబ్బంది పడుతున్న శ్రీనగర్ కాలనీ, భారత్ నగర్, హరిప్రియ నగర్, శ్రీనివాస్ నగర్ కాలనీలలో గురువారం రోజున స్థానిక ఏసిపి రవీందర్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు , టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ ,రాష్ట్ర ఎస్డిఆర్ఎఫ్ 8 బెటాలియన్ బృందాలతో కలిసి క్షేత స్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎక్కడైనా నీటి ప్రవాహంతో సమస్యలు ఉంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని ఆయన తెలిపారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్నా త్వరగా పరిష్కరించడానికి ఎస్డిఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. హైదరాబాద్ రోడ్డు నయాపూల్ బ్రిడ్జి పక్కన ఉన్న గోశాలను కూడా సందర్శించడం జరిగింది. గోశాలలో ఉన్న గోవులను సంబంధిత నిర్వాహకులతో కలిసి సురక్షిత ప్రాంతానికి తరలించడం జరుగుతు ందన్నారు.



## ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు.



**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేట తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బుధవారం వినాయక చవితి పండుగ ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.. ఆయా దేవాలయాలలో. యువజన సంఘాల. కుల ఆధ్వర్యంలో సర్వాంగ సుందరంగా వినాయక మంటపాలను అలంకరించి వినాయకులం ప్రతిష్టి వినాయక నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు.

## పౌల్ట్రీ ఫామ్ లో సుమారు 10 వేల కోళ్ల మృతి..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో భారీ వర్షాలకు గ్రామానికి చెందిన రైతు లద్దబాబు పౌల్ట్రీ ఫామ్ లోకి వరదనీరు వచ్చి చేరడంతో సుమారు పదివేల కోళ్లు మృతి చెందడంతో రైతు బోరున విలపించాడు. ఈ అకాల భారీ వర్షానికి సుమారు 15 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని ప్రభుత్వం స్పందించి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

## మట్టి గణపతి పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం

**మేజర్ న్యూస్, నంగునూరు:-**



మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కలుషితం కాకుండా రక్షిద్దామని రాజగోపాల్ పేట ఎస్ఐ వివేక్ అన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని బుధవారం నంగునూరు మండల కేంద్రంలో నల్లపోచమ్మ రోడ్డులోని వినాయకుడి మండపం వద్ద సాదుల రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి గణపతులను పంపిణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. అలాగే మండలంలోని ఈ విధంగా గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా పెద్దపెద్ద మండపాలు ఏర్పాటు చేసే భక్తులు పూజలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కోల రమేశ్ గౌడ్, కోల మహేందర్ గౌడ్,చౌడుచెర్ల జైపాల్ రెడ్డి,కోల శ్రీధర్ గౌడ్,బూరుగు శ్రీనివాస్ గౌడ్,కోల సతీష్ గౌడ్, ఎల్లగౌడ్, వినోద్, వెంకటరెడ్డి, పవన్, అరుణ్ ,హరీష్, క్రిష్ణా,నితీష్, అభిలాష్,మనోజ్ కుమార్ మరియు యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది

## ఉధృతంగా ప్రవహిస్తున్న మోయ తుమ్మెద వాగు

**మేజర్ న్యూస్, నంగునూరు:-**

ఎగువన కురిసిన వర్షాలతో మోయ తుమ్మెద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. నంగునూరు నుంచి గణపురం వెళ్లే రహదారిలో చెక్ డ్యాం మత్తడి దూకి ప్రవహిస్తుండడంతో రహదారిపై నుంచి నీరు ప్రవహిస్తోంది. దీంతో నంగునూరు ఘనపురం గ్రామాల మధ్యల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రహదారి వెంట ఎవరు వెళ్లకుండా రాజగోపాల పేట ఎస్ఐ టి.వివేక్ ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలో చేపట్టారు. ఈ చర్యల్లో భాగంగా భాగంగా రోడ్డుకు అడ్డంగా కట్టెలు, ట్రాక్టర్ పెట్టి రహదారిని మూసివేశారు. వాగు ప్రవాహం తగ్గేవరకు ఎవరు ఈ దారి వెంట వెళ్లవద్దని ఎస్సై వివేక్ సూచించారు.

# రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్లను విడుదల చేయాలని వినాయకునికి వినతిపత్రం



**రామాయంపేట మేజర్ న్యూస్**

బిఅఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిజాంపేట మండల కేంద్రంలో (ABVP) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్స్ మరియు స్కాలర్షిప్లను విడుదల చేయాలని "వినాయకుని"కి వినతి పత్రం అందజేశారు., ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అజ్ఞానం తొలగించి,తగిన బుద్ధి చెప్పి విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్స్ మరియు స్కాలషిప్లను విడుదల చేసేలాగా దీవించాలని వినాయకుడిని వేడుకోవడం జరిగింది అని అన్నారు. ప్రభుత్వాలు మారిన విద్యార్థుల గోసలు మారడం లేదని, ఆరు పథకాల పేరిట రాష్ట్రాన్ని ఆగం చేసిండు ఈ ముఖ్యమంత్రి అని మండిపడ్డారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్స్ మరియు స్కాలర్షిప్లను విడుదల చేయకుండా కాలక్షేపం గడుపుతున్నాడు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని విద్యార్థులకు రావలసిన ఫీజులను 8300 కోట్లను పెండింగ్ లో పెట్టింది. తద్వారా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విదార్థుల దగ్గరి నుండి వసూలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. హాస్టల్లో కనీసం మౌళిక వసతులు లేకుండా విద్యార్థులు అనారోగ్యానికి గురై చనిపోతున్న ఈ ముఖ్యమంత్రి నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం చాలా బాధాకరమని అన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్ లో వసతులు సరిగా లేని కారణంగా అద్దె భవనంలో విద్యార్థులు ఇరుకిరుకు గదుల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు మెస్,కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదని తద్వారా నాణ్యమైన భోజనం అందడం లేదని దీనికి ప్రభుత్వ వైఫల్యం మే కారణమని ఆరోపించారు. తదితర పరిసరాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనారిటీ గురుకులాల్లో టీచింగ్-నాన్ టీచింగ్ సిబ్బంది లేని కారణంగా విద్యార్థులే చదువుకోవాల్సిన దౌర్భాగ్యమైన స్థితికి దిగజార్చింది దీనితోపాటు గురుకుల లో నిత్య కృత్యంగా మారిన ఫుడ్ పాయిజన్ లను అరికట్టలేక పోయింది. అధికారులు మంత్రులు పేపర్ల ప్రకటనలకే తప్ప సమస్య పరిష్కారం జరిగిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. మత్తుమాదకద్రోగాలు గంజాయి విచ్చలవిడిగా పాఠశాలలో కళాశాలల కేంద్రంగా పెరిగిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, విద్యార్థులను పట్టించుకునే బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. అదేవిధంగా సకాలంలో ఫీజులు అందని కారణంగా కొన్ని ప్రైవేటు కళాశాలలో డిగ్రీ కళాశాలలో మూసివేసిన వైనం చోద్యం చూస్తుంది ఈ ప్రభుత్వం. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వెంటనే మొండి బకాయలను విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు విద్యను పూర్తిగా వ్యాపారంగా మారుస్తున్న యాజమాన్యాలపై చట్టరిత్య చర్యలు తీసుకొని గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మంత్రులు ఎమ్మెల్యేలు రాష్ట్ర ముఖ్యమంత్రి విషయాలన్నిటిపై చర్చించి నిర్ణయాలు తీసుకుని విద్యా సంస్థలను విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని నిజాంపేటలో కొలువుదీరిన గణనాథునికి విన్నపించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు జస్వంత్ రఘు భాను నవదీప్ తదితరులు పాల్గొన్నారు

# పండుగ పూట తప్పని పడిగాపులు

**మేజర్ న్యూస్, నంగునూరు:-**

పండుగ పూట రైతులు యూరియా బస్తాల కోసం నానా యాతనలు పడ్డారు. రాష్ట్రమంతా వినాయక చవితి పర్వదిన వేడుకల్లో ఉంటే సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని ఆగ్రోస్ ఎదుట బుధవారం కురుస్తున్న జోరువానను లెక్క చేయకుండా యూరియా బస్తాల కోసం క్యూ కట్టారు. బ్యాంకు తడుస్తూ వరుసలో నిలబడ్డప్పటికీ రైతులందరికీ సరిపోయే బస్తాలు దొరకక పోవడంతో రైతుల నిరాశతో వెనుదిరిగారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నప్పటికీ, క్షేత్ర స్థాయిలో రైతుల కష్టాలు తీరడం లేదు. ఇందుకు వర్షాన్ని లెక్క చేయకుండా పండుగ పూట యూరియా కోసం రైతులు క్యూ కట్టడమే సజీవ సాక్ష్యం. యూరియా కోసం నంగునూరులో విధవరం రైతులు పడరాని పాట్లు పడ్డారు. రైతులు ఉదయం నుంచే యూరియా బస్తాల కోసం క్యూ కట్టారు. కేవలం 550ల బస్తాలు మాత్రమే అందుబాటులో ఉండడంతో సగం మందికి కూడా యూరియా దక్కలేదు. ఈ సందర్భంగా బస్తాల కోసం రైతుల మధ్య తోపులాట జరిగింది. రాజగోపాల్ పేట పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. గంటల తరబడి వేచి చూసిన రైతులు యూరియా దొరకదని తెలిసి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వంపై ఆవేదనను వెళ్లగక్కారు. యూరియా అందుబాటులో లేక పంటల సాగుకు తాము ఇబ్బందులు పడుతుంటే, కొరత లేదని ప్రభుత్వం చెప్పడంపై రైతులు మండి పడ్డారు. ప్రభుత్వం సరైన ప్రణాళికతో యూరియాను అందుబాటులో ఉంచడంలో విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యూరియాను రైతులకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. యూరియా లేక తమ పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు.



మండల వ్యవసాయ అధికారిని అడ్డుకున్న రైతులు

బుధవారం నంగునూరు లోని ఆగ్రోస్ కేంద్రానికి 554 యూరియా బస్తాలు మాత్రమే వచ్చాయి. క్యూ లైన్లో రైతులు ఎక్కువ మంది ఉండడం, వర్షం కురుస్తుండడంతో రైతులకు టోకెన్లను వ్యవసాయ అధికారులతో పాటు, నంగునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధికారులు అందించారు. ఈ క్రమంలో వచ్చిన బస్తాల కంటే ఎక్కువ టోకెన్లు అందించారు. దీనికి తోడు ఆగ్రోస్ కేంద్రంలో బస్తాలను ఇచ్చేందుకు అవసరమైన ఓటీపీ కోసం రైతుల వద్ద ముందుగానే ఆధార్ కార్డులు తీసుకున్నారు. ఈ క్రమంలో రాసిన టోకెన్ల కంటే ఎక్కువ ఆధార్ కార్డులు తీసుకున్నారు. దీంతో అందరికీ బస్తాలు అందలేదు. ఆగ్రహించిన రైతులు మండల వ్యవసాయ అధికారి బి.గీతను అడ్డుకున్నారు. కదలకుండా కారు చుట్టుముట్టారు. తమకు యూరియా బస్తాలు ఇచ్చే వరకు కదలనిచ్చేది లేదంటూ అడ్డుకున్నారు. సుమారు రెండు గంటల పాటు కదలనివ్వలేదు. విషయం తెలుసుకున్న రాజగోపాలపేట ఎస్సై వివేక్ ఆధ్వర్యంలో పోలీసులు నంగునూరుకు చేరుకుని రైతులకు నచ్చజెప్పి పంపించారు.

# భారీ వర్షాల దృష్ట్యా సంగారెడ్డిలో రెడ్ అలర్ట్



**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

జిల్లాలో కుండపోత వర్షాల కారణంగా వాగువలు, వంకలు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా పోలీసు అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని, ముఖ్యంగా వాగులు, వంకలను చూడటానికి వెళ్లకూడదని, దాటేందుకు ప్రయత్నించరాదని జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ సూచించారు.

చెరువుల వద్ద నీటి మట్టం పరిశీలన

గురువారం జిల్లా ఎస్పీ మహబూబ్ సాగర్ చెరువు, సదాశివపేట ఊబ చెరువులను సందర్శించారు. వరద ప్రవాహం వలన ఏవైనా గ్రామాలకు ప్రమాదం ఉందా అనే అంశంపై ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రమాద అంచున ఉన్న బ్రిడ్జిల వద్ద ప్రత్యేక బందోబస్తు కల్పించాలని ఆయన ఆదేశించారు.

ప్రజలకు ఎస్పీ సూచనలు

శితిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించవద్దని, నీటిలో మునిగిన విద్యుత్ స్తంభాల దగ్గరికి వెళ్లరాదని జిల్లా ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. రైతులు తడి చేతులతో బోర్ మోటార్లు, స్టార్టర్లను ముట్టుకోవద్దని సూచించారు. వినాయక మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా నాణ్యమైన విద్యుత్ కనెక్షన్లు వాడాలని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని జిల్లా ప్రజలను కోరారు.

అధికారులతో ఎస్పీ పర్యటన

ఈ సందర్భనలో సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, ఆర్డిఓ రవీందర్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్, సదాశివపేట మున్సిపల్ కమిషనర్, ఇన్స్పెక్టర్ వెంకటేశ్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నీట మునిగిన దుప్సింగ్ తాండ



**మెదక్ టౌన్ : మేజర్ న్యూస్.**

అకాల వర్షాలతో మెదక్ జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది. హవేలీఘనపూర్ మండలంలోని దుప్సింగ్ తాండ పూర్తిగా నీటమునిగిపోవడంతో గిరిజనులు ఆకలితో అలమటిస్తున్నారు. గత 24 గంటలైనా జిల్లా కలెక్టర్ బాధిత ప్రాంతాన్ని సందర్శించకపోవడం పట్ల స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తెగిపోయిన రోడ్లు స్తంభించిన రవాణా

తీవ్ర వర్షాల కారణంగా రోడ్లు తెగిపోవడంతో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. దీంతో బాధితులకు సరుకులు, ఆహారం చేరక పరిస్థితి విషమంగా మారింది.

ఆస్థి నష్టంపై ప్రభుత్వ ప్రకటన చేయాలి

ఈ సందర్భంగా మెదక్ జిల్లా దుప్సింగ్ తాండ, పోచారం డ్యామ్, పట్టణంలోని పునరావాస కేంద్రాలను సందర్శించిన సిపిఎం ప్రతినిధి బృందం పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించింది. అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యం. అడివయ్య మాట్లాడుతూ %–

%"గత రెండు రోజుల అకాల వర్షాలతో మెదక్ జిల్లాకు తీవ్ర నష్టం జరిగింది. దుప్సింగ్ తాండలోని 80 ఇండ్లు వరదల్లో మునిగిపోయాయి. 8 ఇండ్లు కూలిపోయాయి. మేకలు, గేదెలు చనిపోయాయి. కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు" అని అన్నారు.

30 ఏళ్లుగా అదే సమస్య

దుప్సింగ్ తాండ గత 30 ఏళ్లుగా వర్షాల కారణంగా వరద ముప్పు ఎదుర్కొంటున్నప్పటికీ, అధికారులు సరైన చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. 20 రోజుల క్రితం జిల్లా కలెక్టర్ స్వయంగా తండాను సందర్శించినప్పటికీ ఎటువంటి శాశ్వత చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు.

"జరిగిన నష్టంపై ప్రభుత్వం వెంటనే ప్రకటన చేసి, తగిన పరిహారం అందించాలి. అలాగే శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి" అని యం. అడివయ్య డిమాండ్ చేశారు.

# ఘనంగా వినాయక నిమర్జనం.

**పటాన్ చెరు....**



వినాయక నిమజ్జనం అంటే గణేశ్ చతుర్థి సందర్భంగా గణపతి బప్పకు ఘనంగా పూజలు చేసి, విగ్రహాన్ని నీటిలో నిమజ్జనం చేయడం అని కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పటాన్ చెరు మండలం. కృష్ణవేణి పాఠశాల ముత్తంగి మున్సిపాలిటీ లోని గణపతి నిమజ్జనం ఆనందోత్సవాల మధ్య నిర్వహించామని గణపతిని మట్టితో తయారు చేస్తారు. ఆ విగ్రహాన్ని నది, చెరువు, సముద్రం లేదా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నీటి కుంటల్లో నిమజ్జనం చేస్తారు.ఇది వినాయకుని ఆగమనం నిర్గమనం భావనను తెలియజేస్తుంది. అంటే భగవంతుడు మన ఇంటికి వచ్చి కాపాడి, తిరిగి తన లోకానికి వెళ్ళినట్లుగా బావిస్తామని అర్థమని అన్నారు.గణేశుడు విఘ్నాలను తొలగించి, భక్తుల జీవితంలో ఆనందం కలిగిస్తాడని నమ్మకం.నిమజ్జనం ద్వారా మనకు విడిచిపెట్టడం అనే ఆధ్యాత్మిక సందేశం వస్తుంది అని భావిస్తామని భక్తులు నృత్యాలు, బాణసంచా, ఊరేగింపులతో ఆనందంగా నిమజ్జనాన్ని జరుపుకుంటారు.పర్యావరణానికి హాని కలగకుండా మట్టి విగ్రహాలు (క్లే గణేశ్) మాత్రమే ఉపయోగించాలని ప్రస్తుతం ఎక్కువగా ప్రోత్సహిస్తున్నారు.రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటిని కలుషితం చేస్తాయి కాబట్టి వాటిని నివారించడం మంచిది. వినాయక నిమజ్జనం ప్రాముఖ్యతను తెలియచేస్తుంది అని ప్రిన్సిపాల్ రాజేష్ తెలిపారు. ఈ యొక్క నిమర్జనం కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు

# రెయిన్‌కోట్లు పంపిణీ.



**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

వర్షాకాలంలో మున్సిపల్ కార్మికులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం రెయిన్‌కోట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మొత్తం 150 మంది మున్సిపల్ కార్మికులకు రెయిన్‌కోట్లు అందజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "వర్షాకాలంలో కార్మికులు శ్రమిస్తూ నగర శుభ్రత కోసం కృషి చేస్తున్నారు. వారికి అవసరమైన రక్షణ సామగ్రిని అందజేయడం వాసవి మా ఇల్లు సంస్థ అభినందనీయమైన పని" అని తెలిపారు.

వాసవి మా ఇల్లు వ్యవస్థాపకులు తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ"వర్షంలోనూ తమ కర్తవ్యాన్ని నిర్వర్తించే మున్సిపల్ కార్మికుల కోసం ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి తోపాజి హరీష్, సభ్యులు మ్యాదం రాధా కిషన్, కొంపల్లి విద్యాసాగర్, జూలకంటి బుచ్చిలింగం, అమేటి కిట్టు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కూన సంతోష్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జార్జి, నాయకులు మహేష్ కుమార్, కిరణ్ గౌడ్, శ్రీహరి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు, పోలింగ్ కేంద్రాలలో తుది జాబితా విడుదల.

**వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో, పంచాయతీ పోలింగ్ కేంద్రాలలో తుది జాబితా విడుదల చేసినట్లు ,ఎంపీడీవో అంజయ్య తెలియజేసినారు. ప్రతి గ్రామంలో వార్డుల వారిగా ఓటర్లు తమ తమ పేర్లు పరిశీలించుకొని, తప్పు ఒప్పులు ఉన్నట్లయితే గ్రామ కార్యదర్శికి సలహా ఇచ్చి, సూచనలు పొందగలరు అన్నారు. నాయకులు, కార్యకర్తలు అందరూ ఓటరు తుది జాబితాను గమనించి, మార్పులు చేర్పులు ఉన్నట్లయితే సలహాలు ఇవ్వగలరని,ఆయా గ్రామాల కార్యదర్శులు కోరుచున్నారు.

# మొగ్దుంపల్లి గ్రామాన్ని సందర్శించిన డీపీఓ

**మునిపల్లి మేజర్ న్యూస్**

మండలం పరిధిలోని మొగ్దుంపల్లి గ్రామాన్ని గురువారం నాడు డీపీఓ సాయిబాబా సందర్శించి గ్రామంలో పర్యటించారు. ఈసందర్భంగా గ్రామంలో గల నర్సరి, మురికి కాలువలు, అంగన్‌వాడీ సెంటర్ ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ హరినందన్ రావు, ఎంపీఓ అండాలమ్మ,పంచాయతీ కార్యదర్శి నర్సింలు తదితరులు ఉన్నారు.



# సింగూర్ ప్రాజెక్ట్ నాలుగు గేట్ల ఎత్తివేత

**పుల్కల్ మేజర్ న్యూస్**

సింగూర్ డ్యాం నాలుగు గేట్లను ఎత్తి 46 వేల కుసెక్కుల నీటిని బయటకు పంపించడం జరుగుతుంది అని డిప్యూటీ ఈ నాగరాజు, జేఈవో మహిపాల్ రెడ్డి తెలిపారు ఇన్ఫ్లో 46,965 కుసెక్కులు అవుట్ ఫ్లో 40 వేల 113 కుసెక్కులు నీటిని బయటకు పంపించడం జరుగుతుందని తెలిపారు స్పిల్ వే 37685 కుసెక్కులు జెన్కో ద్వారా ఒక్క వెయ్యి ఎనిమిది వందల ఎనభై ఎనిమిది కుసెక్కుల నీటిని హైదరాబాద్ తాగునీరు 80 కుసెక్కులు, మిషన్ భగీరథ 70 కుసెక్కుల నీరు బయటకు వెళ్లడం జరుగుతుందని ఆయన అన్నారు.

# వరద బాధితులను ఆదుకుంటాం

## రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ పర్యటన..



**రామాయంపేట మేజర్ న్యూస్**

జిల్లాలోని రామాయంపేట లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.వరద బాధితులతో మాట్లాడారు . లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు సహాయక చర్యలను చేపట్టాలని ఆదేశించారు . గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షాల వల్ల రామాయంపేట జలదిగ్బంధంలో చిక్కుకుందన్నారు . గత రెండు రోజుల నుండి భారీ వర్షాలలో చిక్కుకున్న 60 మందిని జిల్లా డిజాస్టర్ యంత్రాంగం ,రెవిన్యూ , పోలీసులు , వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కాపాడారన్నారు . ఇద్దరూ వ్యక్తులు గల్లంతయ్యారన్నారు . వరదల్లో కొట్టుకుపోయిన ఒకరి మృతదేహం లభించిందని మంత్రి వెల్లడించారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు . జిల్లా కు చెందిన ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను కాపాడే పనిలో నిమగ్నమై ఉన్నారన్నారు. వరద ప్రాంతాల్లో, లోతట్టు ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో మంత్రి టెలిఫోన్లో సమీక్షించారు. గత 50 ఏళ్ల లో ఇంతటి భారీ వర్షాలను చూడలేదని స్థానిక ప్రజలు మంత్రికి తెలిపారు. రామాయంపేట లోని కామారెడ్డి రోడ్ లో ఉన్న బీసీ కాలనీ నీటి మునిగిన ఇండ్లను వరద ఉధృతినీ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరిశీలించారు. రామాయంపేటలోని వరద ప్రభావిత ప్రాంతాలను లోతట్టు ప్రాంతాలను మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి నిత్యవసర వస్తువులను భోజనాలను బట్టలను బెడ్ షీట్లను అందజేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. నిజాం పేట మల్క చెరువు , కోనాపుర్ , నందిగామ రోడ్డు లో దెబ్బ తిన్న బ్రిడ్జి , సాయి చెరువు అలుగు లను క్షేత్ర స్థాయిలో మంత్రి దామోదర్ రాజనర్సింహా పరిశీలించారు.చ్చే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలు రెవిన్యూ ,పోలీస్ ,డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బందికి సహకరించాలని మంత్రి ప్రజలకు సూచించారు. భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు సురక్షితమైన ప్రదేశాలలో ఉండాలని సూచించారు. దెబ్బతిన్న ఇండ్లు , పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లు పరిశీలించారు. ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు జననష్టం జరగకుండా నష్ట నివారణ చర్యలను చేపడుతున్నామన్నారు .దెబ్బతిన్న రోడ్లను త్వరలో పునరుద్ధరిస్తామన్నారు. పంట నష్టం .ఆస్తి నష్టం అంశాలను రెవిన్యూ యత్రాంగం అంచనా లు రూపొందిస్తున్నారన్నారు . రామాయంపేట , కామారెడ్డి, మెదక్ లలోని కొన్ని మండలాలలో, ప్రాంతాలలో సుమారు 200 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదయింద అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని మంత్రి వెల్లడించారు. ప్రజలకు పూర్తి అండగా ప్రభుత్వ యంత్రాంగం ఉందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు , రాష్ట్ర , జిల్లాస్థాయి అధికారులు నిరంతరం సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామనీ మంత్రి దామోదర్ రాజనర్సింహా తెలిపారు.. ఈ కార్యక్రమంలోటీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు రమేశ్ రెడ్డి ఎనిశెట్టి సంతోష్ గుప్తా వెంకటి స్వామి శ్రీధర్ రెడ్డి అశోక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# నార్సింగి 44వ జాతీయ రహదారి వర్షం నీటితో దిగ్గంధం

**చేగుంట:: మేజర్ న్యూస్::**



మంగళవారం రాత్రి నుండి కురిసిన అతి భారీ వర్షాల వలన హైదరాబాదు నుండి నిజాంబాద్ వెళ్లే 44వ జాతీయ రహదారి బుధవారం నార్సింగి ఫ్లైఓవర్ వద్ద నీటితో తీగ్బంధించబడింది. రెండు రోజులపాటు కురిసిన వర్షాల వల్ల గతంలో ఎప్పుడూ లేని విధంగా చెరువులు కుంటలు పొంగిపొర్లుతున్నాయి. నార్సింగి పక్కనే ఉన్న వల్లభాపూర్ గ్రామం నుండి భారీగా వచ్చిన నీటి ప్రవాహం కి రెండు వైపులా గజం ఎత్తుకు పైగా ప్రవహించింది రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ నీటిని ఆపలేక చాలా చోట్ల తొలగిపోయి ప్రవాహానికి దారి ఇచ్చింది. అంతకంతకు పెరుగుతున్న నీటి ప్రవాహం వేగం కు రహదారి నిర్మాణానికి వేసిన మట్టి పూర్తిగా తొలగిపోయి రహదారి కూడా కొంతవరకు తెగిపోయింది. దాంతో రహదారిపై ఇరువైపులా భారీ స్థాయిలో వాహనాలు కొన్ని గంటల పాటు నిలిచిపోయాయి. వర్షం తగ్గుముఖం పట్టే వరకు, రహదారిపై ప్రవాహం తగ్గేవరకు ప్రయాణికులు తమ వాహనాలను నిలుపుకోవలసి వచ్చింది. అదేవిధంగా చేగుంట ఊర చెరువు గతంలో ఎన్నడూ లేని విధంగా నలుగు పారడం వల్ల నిజామాబాదు నుండి హైదరాబాదు వెళ్లే ఒకవైపు జాతీయ రహదారి పై భారీ స్థాయిలో నీరు చేరింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వచ్చింది. నార్సింగి రహదారిపై 2017 సంవత్సరం సెప్టెంబర్ నెలలో ఈ జాతీయ రహదారి పైనే వర్షం వల్ల నీరు పెద్ద ఎత్తున నీరు ప్రవహించి రహదారి కోసుకుపోయింది. రహదారికి కింద చిన్న కల్వర్టును నేర్పించడం వల్లే నీరు రహదారిపైకి చేరుతుందని అధికారులు ఆనాడే గుర్తించారు. ఆనాడు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ ప్రాంతాన్ని సందర్శించి భవిష్యత్తులో నీటి ప్రవాహాన్ని తట్టుకునే విధంగా చర్యలు చేపడతామని మరిచిపోయారు. ఆ నిర్లక్ష్యం వల్లే మంగళవారం నుండి బుధవారం వరకు కురిసిన వర్షానికి జాతీయ రహదారికి మళ్లీ తీవ్ర నష్టం జరిగింది. ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగాయి. ఇప్పటికైనా అధికారులు సమస్యను గుర్తించి పెద్ద నీటి ప్రవాహాన్ని తట్టుకునే విధంగా కల్వర్టును నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

# పెద్ద శంకరంపేట లో వర్ష బీభత్సం

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**



గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పెద్దశంకరంపేట మండలంలో జనజీవనం స్థంభించింది. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో వర్షపు నీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రెవెన్యూ అధికారుల వివరాల ప్రకారం మంగళవారం రాత్రి నుండి బుధవారం వరకు 22.6 సెం.మీలు, బుధవారం నుండి గురువారం వరకు 13.2 సెం.మీల భారీ వర్షపాతం నమోదైంది. భారీ వర్షానికి ఇందిరాకాలనీతో పాటు పాత పంచాయితీ వద్ద ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. మండలంలో వర్షానికి పలు ఇళ్లు నేలకూలాయి. టెంకటిలో బురుజు వర్షానికి కూలింది. దీంతో అల్లాదుర్గం సీఐ. రేణుకారెడ్డి, ఎస్ఐ.ప్రవీణెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్, ఇంఛార్జి ఎంపీడీఓలు షాకీర్అలీలు వరదనీరు చేరిన ఇళ్లను పరిశీలించి వారికి భోజనం ఏర్పాటు చేశారు

# భవిష్యత్తులో నార్సింగ్ వద్ద జాతీయ రహదారికి ఇబ్బంది కలగదు

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**చేగుంట:: మేజర్ న్యూస్::**

హైదరాబాదు నుండి నిజామాబాదు కు వెళ్లే 44వ జాతీయ రహదారి కి నార్సింగి ఫ్లైఓవర్ వద్ద భారీ వర్షాలు కురిసినప్పుడు ఏర్పడుతున్న ఇబ్బందులను శాశ్వతంగా తొలగే విధంగా చర్యలు తీసుకుంటానని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. మంగళవారం నుండి బుధవారం కురిసిన భారీ వర్షాలకు జాతీయ రహదారి పై భారీ నీటి ప్రవాహం వల్ల కోసుకుపోయిన ప్రాంతాన్ని ఆయన గురువారం సందర్శించారు. పదే పదే ఈ సమస్య తలెత్తడానికి రహదారి కింద ఉన్న చిన్న నీటి కల్వర్టేనని గ్రహించిన ఆయన అధికారులతో ఫోన్లో మాట్లాడి ఈ సమస్య తొలిగేవిధంగా వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ రహదారిపైకి భారీ స్థాయిలో నీటి ప్రవాహం వస్తున్నందున దానికి అనుగుణంగా పెద్ద కల్వర్టును నిర్మించాల్సి ఉందని ఆయన అధికారులకు సూచించారు. ఈ నీటి ప్రవాహం వల్ల నష్టపోయిన పంటలను, పొలాలలో వేసిన ఇసుకమెటలను ఆయన పరిశీలించారు. వ్యవసాయ,రెవెన్యూ అధికారులను నష్టపోయిన పంటల వివరాలను ప్రభుత్వానికి వివరించి నష్టపరిహారం అందే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల పలుచోట్ల రోడ్లు తెగిపోయాయని,పంట పొలాలలో ఇసుక మెటలు వేసేయని తెలిపారు. వ్యవసాయ రెవెన్యూ అధికారుల అంచనాల మేరకు ఒక నార్సింగ్ మండలంలోని 260 ఎకరాల పంట నష్టపోయిందన్నరు. వచ్చే 24 గంటలు కూడా భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ వారు తెలుపుతున్నారని,ప్రజలందరూ అప్రమత్తతతో ఉండాలని అధికారులు ఎప్పటికప్పుడు సహాయ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. నార్సింగి వద్ద జాతీయ రహదారిపై ఇబ్బంది ఏర్పడిన సమయాన సత్వర చర్యలు తీసుకున్న రెవెన్యూ, పోలీసు బిజెపి నాయకులకు ఆయన అభినందనలు తెలిపారు. విద్యుత్తు అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎక్కడైనా విద్యుత్తు సమస్య ఏర్పడితే అప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకునే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. కేంద్రమంత్రి రాజ్నాథ్ సింగ్,పార్టీ అధ్యక్షులు నడ్డా ఆదేశాల మేరకు ప్రతి బిజెపి ప్రజా ప్రతినిధి, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాలలో ఉంటూ, ప్రజలను అప్రమత్తం చేస్తూ, అధికారులతో కలిసి సహాయ చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారని అన్నారు. బిబిపేట చెరువు తెగిపోయే అవకాశం ఉందని అధికారులు తెలిపారని, అందువల్ల ప్రవాహానికి గురయ్యే నందగోకులం, నస్కల్,రాంపూర్ గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాగి రాములు, దుబ్బాక నియోజకవర్గం పార్టీ నాయకులు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

